మనసులో మాట
KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప
గురువారం 21 మే 2026 పేజీలు : 8

19 మంది లబ్ధిదారులకు రూ. 11,24,000 చెక్కుల అందజేత

పార్టీలకతీతంగా ముఖ్యమంత్రి సహాయ నిధి పంపిణీ: వెంకటగిరి ఎమ్మెల్యే

భూకబ్జాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

వెంకటగిరి, మే - 20 (మనసులో మాట): గత ఐదేళ్ల రాక్షస పాలన పోయి, రాష్ట్రంలో ప్రజా పాలన వచ్చిందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ పార్టీలతో సంబంధం లేకుండా ప్రభుత్వ సాయం అందుతుందని వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ స్పష్టం చేశారు. బుధవారం మున్సిపల్ కార్యాలయం నందు జఒ్రా యూనిట్ విభాగ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూఈరోజు డక్కిలి, బాలాయపల్లి, వెంకటగిరి రూరల్, వెంకటగిరి పట్టణమునకు చెందిన 19 మంది లబ్ధిదారులకు రూ. 11 లక్షల 24 వేల విలువైన చెక్కులను అందించడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు వెంకటగిరి నియోజకవర్గంలో ఆరోగ్యశ్రీ ద్వారా కవర్ కాని వైద్య ఖర్చుల నిమిత్తం, 542 మంది బాధితులకు సుమారు రూ. 5 కోట్ల వరకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరు చేయించి అందజేశామని ఆయన గుర్తుచేశారు. ఆపదలో ఉన్నవారు ఏ పార్టీకి చెందినవారైనా, వారిని ఆదుకునే బాధ్యత ఈ ప్రభుత్వానిదే అని ఆయన హామీ ఇచ్చారు. 2019 నుంచి 2024 వరకు జరిగిన గత ప్రభుత్వ పాలనలో పేదలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఎమ్మెల్యే విమర్శించారు. కొందరు నాయకులు, అధికారులతో కుమ్మక్కై తప్పుడు పత్రాలతో ప్రభుత్వ, ప్రైవేటు మరియు పాఠశాలల భూములను సైతం ఆక్రమించుకున్నారని ఆయన మండిపడ్డారు. పాత తేదీలతో దొంగ పత్రాలు సృష్టించి భూకబ్జాలకు పాల్పడే వారిని, వారికి సహకరించే అధికారులను ఉపేక్షించే ప్రసక్తే లేదని ఆయన కఠినంగా హెచ్చరించారు. వెంకటగిరిలో అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని, ప్రజలు ఈ మార్పును గమనించాలని కురుగొండ్ల రామకృష్ణ కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు ల బ్బిదారులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీలో ఎమ్మెల్యే ఆదిమూలం

పిచ్చాటూరులో నలుగురు బాధితులకు రూ.4.92 లక్షలు పంపిణీ

తిరుపతి జిల్లా బ్యూరో మే 20(మనసులో మాట): బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ శ్రీరామ రక్షగా నిలుస్తోందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు. బుధవారం పిచ్చాటూరు టీడీపీ కార్యాలయంలో నలుగురు బాధితులకు రూ. 4.92 లక్షలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వివిధ కారణాల వల్ల హఠాత్తుగా అనారోగ్యం బారిన పడి ప్రాణాలు కాపాడుకోవడం కోసం విధిలేని పరిస్థితుల్లో చికిత్సకు వేలల్లో.. లక్షలలో.. స్థాయికి మించి ఖర్చు చేసి ఇబ్బంది పడుతుంటాతన్నారు. అలాంటి కుటుంబాలను ఆదుకోవడానికి సీఎం రిలీఫ్ ఫండ్ పథకం ఆపన్న హస్తంలా చేయూతనిస్తుందని ఎమ్మెల్యే కొనియాడారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందుకున్న బాదితుల వివరాలు. నాగలాపురం - మిగతా వార్త 2లో

గంజాయి విక్రయాలపై చిన్నచౌక్ పోలీసుల ప్రత్యేక దాడులు..

1.600 కిలోల గంజాయి స్వాధీనం,

ముగ్గురు అరెస్ట్

- కడప డిఎస్పి బాలస్వామి రెడ్డి

కడప మే 20 (మనసులో మాట): వైఎస్సార్ కడప జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ షేల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు గంజాయి విక్రయాలు, అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులు అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి ఒక కేజీ 600 గ్రాముల - మిగతా వార్త 2లో

మండపానికి... మోక్షం ఎప్పుడు...

- కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వరుని కళ్యాణమండపం తెరుచుకునేది ఎప్పుడు.
- కాంట్రాక్టర్ కళ్యాణ మండపం మరమ్మత్తుల పనులను నత్తనడకన నడిపిస్తున్నాడు...
- కాంట్రాక్టర్లో కదలిక... చలనం... ఎప్పుడు వస్తుందో మండపం పనులు ఎప్పుడు ముందుకు సాగుతాయో ఆ వెంకన్న కె... ఎరుక...

నెల్లూరు జిల్లా బ్యూరో (మనసులో మాట) మే 20: ఉమ్మడి నెల్లూరు జిల్లా, నాయుడుపేటలో తిరుమల తిరుపతి దేవస్థానానికి సంబంధించిన (టి.టి.డి) కళ్యాణ మండపం మరమ్మత్తుల పేరుతో నెలలు తరబడి మూసేయడం సరికాదు అంటున్నారు భక్తులు. పేదవాడి ఆర్థిక స్థోమతను అంచనా వేసి అందరికీ అందుబాటులో ఉండే విధంగా తిరుమల తిరుపతి దేవస్థానం వారు సదుద్దేశంతో కళ్యాణమండపానికి బాడుగను నిర్ణయించారు. ఇప్పుడు మరమ్మత్తుల పేరుతో ఆ మండపాన్ని మూసివేశారు. పేదవారు పెళ్లి చేసుకోవాలంటే మండపం అందుబాటులో లేకపోవడంతో బయట మండపాలలో పెళ్లి చేసుకోవాలంటే పేదవారు అదనపు భారం మోయాల్సి వస్తుంది అంటూ భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా చాలామందికి తిరుమల కొండమీద వివాహం చేసుకోవాలని ఉంటుంది. కానీ అందరికీ అది సాధ్యపడదు. అలాంటి వారి కోసం తిరుమల తిరుపతి దేవస్థానం వారు కొన్ని పట్టణాలలో కళ్యాణ మండపాలను ఏర్పాటు చేసి స్వామివారి కృప కటాక్షాలు పొందే విధంగా ఏర్పాటు చేశారు... కానీ నాయుడుపేటలో ఉన్న కళ్యాణ మండపం నెలలు తరబడి మరమ్మత్తుల పేరుతో మూసేయడం ఎంతవరకు న్యాయం అంటున్నారు భక్తులు. ఇప్పటికైనా దేవస్థానం అధికారులు కళ్యాణ మండపం మరమ్మత్తులు తొందరగా జరిపించాలని భక్తులు, ప్రజలు కోరుకుంటున్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీలో ఎమ్మెల్యే ఆదిమూలం

– మొదటి పేజీ తరువాయి మండలం కృష్ణాపురం కు చెందిన బి డిల్లీ బాబు కు రూ.1,90,756లు, వరదయ్యపాలెం మండలం కంబాక్కం కు చెందిన డి చందు కు రూ.1,10,116లు, నారాయణవనం కు చెందిన ఏ.వెంకటేష్ కు రూ.96,534లు, అలాగే బి. ఎన్ కండ్రిగ మండలం వెస్ట్ వరత్తూరు కు చెందిన ఇ.రాధాకృష్ణ ఆచారి కి రూ.95,103లు చెక్కులను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పంపిణీ చేశారు.

వీరందరూ సీఎం రిలీఫ్ ఫండ్ కోసం తనను ఆశ్రయించిన వెంటనే తన ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేయగా ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేసిందని ఎమ్మెల్యే వివరించారు.తాను కోరిన వెంటనే బాధితులకు సాయం అందించిన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ డి ఇలంగోవన్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు వాసు రెడ్డి, పద్దు రాజు, రవి రెడ్డి, డిల్లీ బాబు తదితరులు పాల్గొన్నారు.

11.83 టన్నుల చెత్తను సేకరణ

డిప్యూటీ ఎంపిడిఓ

బాలాయపల్లి (మనసులోమాట):మండలంలోని 24 గ్రామ పంచాయతీ లలో 11.83 టన్నుల చెత్తను సేకరించడం జరిగిందని డిప్యూటీ ఎంపిడిఓ రామకృష్ణ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని వెంగమాంబ పురం, బాలాయపల్లి పంచాయతీ జరుగుతున్నా స్వచ్ఛ పధం ను తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు 11.83 టన్నులు చెత్త సేకరించి కాల్చడం జరిగిందన్నారు. అలాగే దాదాపు 22 కిలోమీటర్లు పొడవు కలిగిన రహదారులను శుభ్రం చేయడం జరిగిందన్నారు. చెత్తను చెత్త సేకరణ చేస్తున్నవారికి అందజేసి ప్రజలు సహకరించాలని కోరారు.చెత్త ఎక్కడపడితే అక్కడ వేయడం వల్ల గ్రామాల్లో పారిశుద్ధంలో పెంచి అంటువ్యాధులు వచ్చే ప్రమాదం ఉందన్నారు.ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి గ్రీన్ అంబాసిడర్లు తదితరులు ఉన్నారు.

అంధకారంలో కె.ఆర్.ఆర్ కాలనీలోని తూర్పువీధి

రాత్రి 11 నుండి ఉదయం 8 వరకు కరెంట్ నిల్... తూతూ మంత్రంగా మరమ్మత్తు పనులు

రాత్రి పరిస్థితే తిరిగి యథావిధి - తీవ్ర అవస్థల్లో స్థానికులు - అనధికారిక సెలవులో లైన్ మాన్ ఉన్నట్లు సమాచారం..?



నెల్లూరు జిల్లా బ్యూరో (మనసులో మాట) మే 20: పొదలకూరు పట్టణంలోని కెఆర్ఆర్ కాలనీ తూర్పు వీధి ప్రజలు విద్యుత్ సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మంగళవారం రాత్రి 11 గంటల నుంచి బుధవారం ఉదయం 8 గంటల వరకు కరెంట్ లేకపోవడంతో స్థానికులు ఉక్కపోతలో రాత్రంతా నిద్రలేక గడిపారు.వేసవి తీవ్రత మధ్య విద్యుత్ స్తంభం వద్ద లోడ్ ఎక్కువై విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో వృద్ధులు,చిన్నపిల్లలు ఉన్న కుటుంబాలు మరింత ఇబ్బందులకు గురయ్యాయి.

ఆ ఏరియా లైన్‌మాన్ అనధికారికంగా సెలవులో ఉండడం ఆయన ఫోన్ కూడా అందుబాటులో లేకపోవడంతో సమస్య ఎవరికి చెప్పాలో తెలియక కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ట్రాన్స్‌కో ఏఈకి పలుమార్లు ఫోన్ చేసినా స్పందన లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం మారినా అధికారుల పనితీరులో మాత్రం ఎలాంటి మార్పు కనిపించడం లేదని,ఇలాంటి నిర్లక్ష్యంతో ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని ప్రజలు మండిపడుతున్నారు. సిబ్బంది వచ్చి మరమ్మత్తులు చేసిన మధ్యాహ్నం అయ్యే సరికి తిరిగి అదే పరిస్థితి దాపురించింది.లోడ్ ఎక్కువ కావడంతో మరమ్మత్తులకు గురై విద్యుత్ కు అంతరాయం ఏర్పాడింది. కాలనీలోని తూర్పు వీధిలో తరచూ విద్యుత్ సమస్యలు వస్తున్నాయని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.కాలనీలోని ఆ ప్రాంతంలో కేబుల్ వైరు పూర్తిగా దెబ్బతినిందని మరమ్మత్తులు చేసేందుకు వచ్చిన ప్రయివేటు సిబ్బంది తెలిపారు.ఆ ఏరియాలో మెయిన్ వైర్ మారిస్తే కానీ సమస్యకు పరిష్కారం దొరకదు.ఇప్పటికైనా అధికారులు స్పందించి మెయిన్ వైరును మర్చాలని కోరుతున్నారు.

గంజాయి విక్రయాలపై చిన్నచౌక్ పోలీసుల ప్రత్యేక దాడులు..

1.600 కిలోల గంజాయి స్వాధీనం – ముగ్గురు అరెస్ట్

- కడప డిఎస్పి బాలస్వామి రెడ్డి

– మొదటి పేజీ తరువాయి గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు కడప ఇన్చార్జి డిఎస్పి బాలస్వామి రెడ్డి తెలిపారు కడప డిఎస్పీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో డిఎస్పీ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ నచ్చితే విశ్వనాథ్ ఆదేశాల మేరకు కడప డిఎస్పి పర్యవేక్షణలో బి. రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో చిన్నచౌక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక దాడులు నిర్వహించినట్లు తెలిపారు.అరెస్ట్ అయిన వారిలో కమలాపురం మాధవ, అంగడివీధి ప్రాంతం, మామిళ్లపల్లి పంచాయతీ, చింతకొమ్మదిన్నె మండలం; సాకే శంకర్ అలియాస్ శివ, స్వగ్రామం మున్నా నగర్, అనంతపురం, ప్రస్తుతం ప్రకాష్ నగర్, కడప; పులవపల్లి మనోజ్ కుమార్, నిరంజన్ నగర్, ప్రకాష్ నగర్, కడప సిటీకి చెందినవారని తెలిపారు. ఈ నెల 20వ తేదీన చిన్నచౌక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్లు యు. ప్రతాప్ రెడ్డి, టి. హరిప్రసాద్ సిబ్బందితో కలిసి కడప పట్టణ పరిధిలోని తాడిపత్రితిరుపతి బైపాస్ రోడ్డులో నానాపల్లి క్రాస్ రోడ్డు సమీపంలో నిఘా నిర్వహించి గంజాయి విక్రయిస్తున్న ఈ ముగ్గురిని అదుపులోకి తీసుకుని గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వారిపై కేసు నమోదు చేసి న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు.

ప్రాథమిక విచారణలో నిందితులు కడప సిటీ యర్రముక్కపల్లికి చెందిన రాఘవ అనే వ్యక్తి వద్ద నుంచి గంజాయిని తీసుకుని విక్రయిస్తున్నట్లు ఒప్పుకున్నారని పోలీసులు తెలిపారు. ఈ గంజాయి అక్రమ రవాణాలో మరెవరి సంబంధాలు ఉన్నాయన్న దానిపై లోతుగా విచారణ కొనసాగుతోందన్నారు. గంజాయి విక్రయాలు, కొనుగోళ్లు, నిల్వలు మరియు అక్రమ రవాణాపై పోలీసులు నిరంతర నిఘా కొనసాగిస్తున్నారని, ఇటువంటి కార్యకలాపాలలో పాల్గొనే వారిపై ఎన్‌డీపీఎస్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ బాలస్వామిరెడ్డి హెచ్చరించారు. గంజాయి లేదా ఇతర మాదక ద్రవ్యాలను విక్రయించడం, కొనుగోలు చేయడం లేదా నిల్వ చేయడం చట్టరీత్యా నేరమని, ఇలాంటి కార్యకలాపాలు గమనించిన ప్రజలు వెంటనే సమీప పోలీస్ స్టేషన్ లేదా డయల్ 112కు సమాచారం ఇవ్వాలని డిఎస్పి సూచించారు. యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పర్యవేక్షణతో పాటు అవగాహన కల్పించాలని కోరారు. గంజాయి వినియోగం ఆరోగ్యానికి, కుటుంబానికి, సమాజానికి హానికరమని పేర్కొన్నారు. అలాగే గంజాయి అక్రమ రవాణా లేదా విక్రయాలలో పాల్గొనే వారిపై పీడీ యాక్ట్ నమోదు చేయడం, నగర బహిష్కరణ వంటి కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు ముద్దాయిలను అరెస్ట్ చేసి గంజాయిని స్వాధీనం చేసుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన చిన్నచౌక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్లు యు. ప్రతాప్ రెడ్డి, టి. హరిప్రసాద్, స్టేషన్ సిబ్బంది వేణు, శివకుమార్, ఖాదర్ హుస్సేన్, సుధాకర్ యాదవ్, మాధవరెడ్డి, నాగరాజు మరియు ఇతర సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించినట్లు డిఎస్పి తెలిపారు.

కొత్తవీరాపురంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా గంగమ్మ జాతర

ఏర్పేడు మే 20 (మనసులో మాట) : ఏర్పేడు మండలం కొత్తవీరాపురం గ్రామంలో గ్రామ దేవత గంగమ్మ జాతర వేడుకలు ఆదివారం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. జాతర సందర్భంగా గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, చిన్నారుల నుండి వృద్ధుల వరకు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏడాది నిర్వహించే ఈ జాతరకు గ్రామ ప్రజలు అత్యంత ప్రాధాన్యత ఇస్తారని, గ్రామ శ్రేయస్సు, పంటలాభం, ప్రజల ఆయురారోగ్యాల కోసం గంగమ్మ తల్లిని భక్తితో ప్రార్థిస్తారని గ్రామ పెద్దలు తెలిపారు. జాతర సందర్భంగా అమ్మవారి ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించి, సంప్రదాయ పద్ధతుల్లో పూజలు నిర్వహించారు. డప్పుల మోగింపులతో, భక్తుల జైజైధ్వనాలతో గ్రామం మొత్తం సందడిగా మారింది. ఈ సందర్భంగా మద్దూరు వెంకటముని రెడ్డి అమ్మవారికి పొన్నారి దంతులను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ ప్రజలకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని తమ కోరికలు నెరవేరాలని ప్రార్థించారు. జాతరలో భాగంగా గ్రామ యువకులు, మహిళలు భక్తి కార్యక్రమాల్లో పాల్గొని సంప్రదాయ నృత్యాలు, హారతులతో వేడుకలను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. గ్రామంలోని ప్రధాన వీధుల్లో భక్తుల రాకపోకలతో పండుగ వాతావరణం నెలకొంది. ఎక్కడ చూసినా రంగురంగుల విద్యుత్ అలంకరణలు, పూలతోరణాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

ఈ కార్యక్రమంలో రామదాసు, రంగయ్య, సుబ్రహ్మణ్యం, బంగారయ్య, జై కుమార్, గాండ్ల గిరి, నంబాక చంగల్ రాయలు, మద్దూరు మునస్వామి, కంచల గణేష్‌తో పాటు గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జాతర ప్రశాంతంగా ముగియడంతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

ద్విచక్ర వాహన దారులకు ఉచితంగా హెల్మెట్ లు పంపిణీ

సూళ్లూరుపేట (మనసులో మాట) మే 20: సూళ్లూరుపేట హాలీక్రాస్ జంక్షన్ వద్ద బుధవారం జూనియర్ ఎన్టీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కావలి హరికృష్ణ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనదారులకు ఉచితంగా హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి సూళ్లూరుపేట సీఐ మురళీకృష్ణ, ఎస్ఐ అజయ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై వాహనదారులకు హెల్మెట్లు అందజేశారు. మొత్తం 35 మంది ద్విచక్ర వాహనదారులకు ఉచితంగా హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఐ మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ వాహనదారులతో ప్రతిజ్ఞ కూడా చేయించారు. అభిమానులు కేశవ చంద్రశేఖర్, గుల్సార్, బాల, అజయ్ పాల్గొన్నారు. అభిమానులు సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలను ప్రత్యేకంగా నిర్వహించారు. స్థానికుల ప్రశంసలు అందుకుంది.

వడ్డూరు గంగమ్మ జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే

- ఘనంగా ఆహ్వానించిన గ్రామస్థులు

పలమనేరు మే 20 (మనసులో మాట) : పెద్దపంజాని మండలం కొలత్తూరు పంచాయతీ గూబగుండ్ల పల్లి (వడ్డూరు) నందు జరిగిన గంగమ్మ తల్లి జాతర మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి బుధవారం పాల్గొన్నారు. అత్యంత వైభవంగా జరిగిన ఈ వేడుకల్లో ఆయన మండల టీడీపీ నాయకులతో కలసి ఆయన పాల్గొని అమ్మవారిని దర్శించుకొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, మహిళలు మంగళహారతులతో మంగళవాయిద్యాల మధ్య ఘనంగా స్వాగతం తెలియగా జాతర నిర్వహకులు ఎమ్మెల్యేకు తీర్థప్రసాదాలు అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..... పల్లెలు పాడిపంటలతో కళకళలాడాలని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. "మన సంస్కృతి, సంప్రదాయాలకు ఈ జాతరలు ప్రతిబింబాలని కులమతాలకు అతీతంగా అందరూ కలిసి జరుపుకునే ఈ పండుగలో అందరితో కలసి పాల్గొనడంతన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. గ్రామ అభివృద్ధికి నా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలియజేశారు." ఈ కార్యక్రమాల్లో నాయకులు మురహరిరెడ్డి, రోజారెడ్డి,సుధాకర్ రెడ్డి,శ్రీ రాములు,ఎంపీటీసీ సుబ్రహ్మణ్యం గ్రామస్థులు రఘు, రామూర్తి,సూరి,ఆదినారాయణ పాల్గొన్నారు.

సూళ్లూరుపేటలో కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ ఆధ్వర్యంలో

మెడికల్ షాపులు బంద్

ఏఐఓసిడి, ఏపిసిడిఏ,టిడిసిడిఏ ఆధ్వర్యంలో ఆన్లైన్ మందుల అమ్మకాలను వ్యతిరేకిస్తూ ర్యాలీ, ఆర్డీవోకు వినతి పత్రం

సూళ్లూరుపేట (మనసులో మాట) మే 20: భారతదేశ వ్యాప్తంగా 12.40 లక్షలకుపైగా కెమిస్టులు మరియు డిస్ట్రిబ్యూటర్లకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ ఏఐఓసిడి జాతీయ సంస్థకు అనుబంధంగా ఉన్న సంస్థలు బుధవారం సూళ్లూరుపేట తహసిల్దార్ కార్యాలయం నుండి ఆర్డీవో ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లి ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలోని వివిధ అధికారుల దృష్టికి పలుమార్లు ఈ సమస్యను తీసుకెళ్లినప్పటికీ, ఔషధ వ్యాపారం మరియు ప్రజారోగ్యానికి సంబంధించిన అనేక కీలక సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కాలేదు. ప్రస్తుతం పరిస్థితి అత్యంత ఆందోళనకర స్థాయికి చేరిందని, ప్రస్తుతం 12.40 లక్షలకుపైగా కెమిస్టుల జీవనోపాధికి మరియు సుమారు 4 నుండి 5 కోట్ల ఆధారిత కుటుంబ సభ్యుల భవిష్యత్తుకు తీవ్రమైన ముప్పుగా మారిందని, ఈ నేపథ్యంలో, మా జాతీయ సంస్థ ఏఐఓసిడి క్రింది దీర్ఘకాలిక సమస్యలపై నిరసనగా 20 వ తేదీన దేశవ్యాప్త ఫార్మాస్యూటికల్ ట్రేడ్ బంద్ నిర్వహించనున్నట్లు తెలిపారు.

పెద్ద కార్పొరేట్ సంస్థల ద్వారా అమలవుతున్న దోపిడీ ధరల విధానం,

26.03.2020 తేదీ గల జిఎస్ఆర్ 220 (ఇ) నోటిఫికేషన్ ఉపసంహరించుకోవాలని,

అక్రమ ఈ-ఫార్మసీల అదుపులేని పెరుగుదల మరియు పెద్ద కార్పొరేట్ సంస్థల దోపిడీ ధరల విధానం ప్రస్తుత ఔషధ పంపిణీ వ్యవస్థపై తీవ్రమైన ప్రభావం చూపుతున్నాయి.

ఇవి చిన్న మరియు మధ్య తరహా కెమిస్టుల ఉనికికే కాకుండా ప్రజారోగ్యానికి కూడా తీవ్రమైన ముప్పును కలిగిస్తున్నాయని తెలిపారు.

చెల్లుబాటు అయ్యే ప్రిస్క్రిప్షన్ లేకుండా మందుల విక్రయాలు జరపడం,

ప్రిస్క్రిప్షన్ల పునర్వినియోగం మరియు దుర్వినియోగం, యాంటీబయాటిక్స్ మరియు అలవాటు కలిగించే మందుల సులభంగా అందుబాటులో ఉండడం,

నకిలీ లేదా ధృవీకరించలేని ప్రిస్క్రిప్షన్ల వినియోగం, ఫార్మసిస్ట్ మరియు రోగి మధ్య ప్రత్యక్ష సంబంధం లేకపోవడం, వివిధ ప్రాంతాల్లో బలహీనమైన నియంత్రణ వ్యవస్థ, నకిలీ లేదా సరైన విధంగా నిల్వ చేయని మందుల ప్రమాదం, అవి నేరుగా రోగి భద్రతకు సంబంధించినవి. ప్రస్తుత వ్యవస్థ ద్వారా అర్హత కలిగిన వైద్యులు మరియు నమోదిత ఫార్మసిస్ట్‌ల ద్వారా సరైన రోగికి సరైన మందు చేరేలా జరుగుతోంది. ఈ వ్యవస్థలో ఏ విధమైన బలహీనత వచ్చినా ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. అలాగే, పెద్ద కార్పొరేట్ సంస్థలు అమలు చేస్తున్న భారీ డిస్కౌంట్ విధానాలు న్యాయమైన పోటీని దెబ్బతీస్తూ, చిన్న కెమిస్టులు వ్యాపారాన్ని కొనసాగించడం కష్టతరం చేస్తున్నాయి. దీని వలన అసమతుల్యమైన మరియు అస్థిరమైన మార్కెట్ పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అదేవిధంగా, కోవిడ్ -19 మహమ్మారి అత్యవసర పరిస్థితుల నేపథ్యంలో జారీ చేసిన +హ= 220 జు నోటిఫికేషన్‌ను మీ దృష్టికి తీసుకురావాలని ప్రస్తుత పరిస్థితులు చాలాకాలం క్రితమే ముగిసినప్పటికీ, ఈ నోటిఫికేషన్‌ను ఇంకా కొనసాగించడం ద్వారా డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ రూల్స్‌లోని ముఖ్యమైన భద్రతా నిబంధనలను పక్కన పెట్టే విధంగా దుర్వినియోగం జరుగుతోంది. దోపిడీ ధరల విధానాన్ని అరికట్టేందుకు మరియు న్యాయమైన వ్యాపార విధానాలను అమలు చేయుటకు తగిన చర్యలు తీసుకోవాలని, ఈ సమస్యల పరిష్కారానికి ఆర్డీవో కార్యాలయం సహకారంతో తక్షణ చర్యలు తీసుకోగలరని ఆశిస్తున్నట్లు తెలిపారు.

బంగారం ధరలు పెరగడంతో చోరీల ముప్పు..

వ్యాపారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- సూళ్ళూరుపేట సీఐ ఎం. మురళీకృష్ణ

- ఆలయాలకు వచ్చే భక్తులు, పరిశ్రమల కార్మికులు జాగ్రత్త వహించాలి

- అంతరాష్ట్ర సరిహద్దుల్లో నిఘా ముమ్మరం: మీడియాకు తెలిపిన సీఐ

సూళ్ళూరుపేట(మనసులో మాట) మే 20: మార్కెట్లో బంగారం ధరలు భారీగా పెరగడంతో దొంగలకు ఇవి సులభమైన లక్ష్యాలుగా (జుఖంఎ ఖుతీస్త్రవ్ం) మారాయని, ఈ నేపథ్యంలో బంగారు దుకాణాల యజమానులు, ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూళ్ళూరుపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం. మురళీకృష్ణ మీడియాకు తెలిపారు. ఆంధ్ర-తమిళనాడు అంతరాష్ట్ర సరిహద్దు ప్రాంతాలైన సూళ్ళూరుపేట, తడ పరిసరాల్లో చోరీల నివారణకు, ప్రజల ఆస్తుల రక్షణకు పోలీస్ శాఖ తీసుకుంటున్న ముందస్తు భద్రతా చర్యలను ఆయన బుధవారం మీడియాకు వెల్లడించారు. ఈ సందర్భంగా సీఐ మురళీకృష్ణ మాట్లాడుతూ, సరిహద్దు ప్రాంతం కావడంతో ఇతర రాష్ట్రాల దొంగల ముఠాల కదలికలు ఉండే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా సూళ్ళూరుపేట పరిసరాల్లోని ప్రముఖ ఆలయాలకు వచ్చే భక్తులు, మహిళలు తమ బంగారు ఆభరణాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అలాగే తడ, శ్రీసిటీ పారిశ్రామిక ప్రాంతాల్లోని వివిధ పరిశ్రమలకు షిఫ్టుల వారీగా డ్యూటీలకు వెళ్లి వచ్చే కార్మికులు, ఉద్యోగులు రాత్రి సమయాల్లో ప్రయాణించేటప్పుడు

స్వీయ రక్షణ చర్యలు పాటించాలని పత్రికా ముఖంగా కోరారు.

వ్యాపారస్తులకు సీఐ జారీ చేసిన ముఖ్య సూచనలు:

24 గంటల సీసీటీవీ నిఘా: ప్రతి బంగారు దుకాణంలో నాణ్యమైన సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసి, కనీసం 90 రోజుల ఫుటేజ్ బ్యాకప్ ఉండేలా చూడాలి.

భద్రతా ఏర్పాట్లు: దుకాణాలకు ఆధునిక అలారం సిస్టమ్స్, సెన్సార్ డోర్లు, ఫైర్ సేఫ్టీ పరికరాలను అమర్చుకోవడంతో పాటు రాత్రి వేళల్లో సమర్థులైన సెక్యూరిటీ గార్డులను నియమించుకోవాలి.

రవాణాపై నిఘా: పెద్ద మొత్తంలో నగదు లేదా బంగారాన్ని వేరే ప్రాంతాలకు తరలించే సమయంలో ముందస్తుగా స్థానిక పోలీసుల సహకారం తీసుకోవాలి.

కస్టమర్ల వివరాలు: బంగారం కొనుగోలు, అమ్మకాల సమయంలో కస్టమర్ల పూర్తి వివరాలు, గుర్తింపు కార్డులు నమోదు చేయాలి. షాపు సిబ్బంది ఐడీ ప్రూఫ్‌లను కూడా పక్కాగా భద్రపరచాలి.

సైబర్ అలర్ట్: పెరుగుతున్న సైబర్ మోసాల పట్ల వ్యాపారులు తస్మాత్ జాగ్రత్తగా ఉండాలని, అనుమానాస్పద ఫోన్ కాల్స్ లేదా ఆన్‌లైన్ లావాదేవీలను నమ్మరాదని స్పష్టం చేశారు.

సరిహద్దు దాటి వచ్చే అంతరాష్ట్ర ముఠాల కదలికలపై నిఘా ఉంచేందుకు చెక్‌పోస్టుల వద్ద తనిఖీలను ముమ్మరం చేశామని సీఐ తెలిపారు. వ్యాపారస్తులు, ప్రజలు తమ పరిసరాల్లో ఎలాంటి అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు గమనించినా తక్షణమే పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని సీఐ ఎం. మురళీకృష్ణ మీడియా ద్వారా పిలుపునిచ్చారు.

అన్నా క్యాంటీన్లు ఆకస్మిక తనిఖీలు చేసిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

శ్రీకాళహస్తి మే 20 (మనసులో మాట) : శ్రీకాళహస్తిలోని స్వర్ణముఖి నది సమీపంలో ఉన్న అన్నా క్యాంటీన్‌తో పాటు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్‌ను స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా క్యాంటీన్లలో భోజనం చేస్తున్న ప్రజలతో ఎమ్మెల్యే మమేకమై, భోజన నాణ్యత, వసతులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. భోజనం సంతృప్తికరంగా ఉందని, నాణ్యమైన ఆహారం అందిస్తున్నారని పలువురు లబ్ధిదారులు తెలిపారు. క్యాంటీన్లలో అందిస్తున్న భోజనం అద్భుతంగా ఉందంటూ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, అన్నా క్యాంటీన్లలో అందిస్తున్న భోజన వసతులను స్వయంగా పరిశీలించామని, అక్కడ భోజనం చేస్తున్న వారు కూడా సంతృప్తి వ్యక్తం చేశారని తెలిపారు. తమిళనాడు నుంచి వచ్చిన కొందరు ప్రజలు కూడా తమిళనాడులోని అమ్మ క్యాంటీన్ల కంటే ఆంధ్రప్రదేశ్‌లోని అన్నా క్యాంటీన్లలో భోజనం మరింత బాగుందని చెప్పారని పేర్కొన్నారు. రేణిగుంటలో మరో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయడానికి కార్యాచరణ చేపడుతున్నామని, త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ఎమ్మెల్యే వెల్లడించారు. రాష్ట్రంలోని పేద ప్రజలకు ఆకలి లేకుండా చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేశారని తెలిపారు. ప్రతిరోజూ ప్రజలకు పౌష్టికాహారం సమృద్ధిగా అందిస్తున్నందున ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్, ముని రాజానాయుడు, మాజీ కౌన్సిలర్ దుర్గా ప్రసాద్, బషీర్, కంటా రమేష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తిలో మెడికల్ షాపుల సమ్మెకు మద్దతుగా భారీ ర్యాలీ

శ్రీకాళహస్తి మే 20 (మనసులో మాట) : ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ పిలుపు మేరకు ఈనెల 19వ తేదీ రాత్రి 12 గంటల నుంచి 20వ తేదీ రాత్రి 12 గంటల వరకు దేశవ్యాప్తంగా మెడికల్ షాపులు మూసివేసి సమ్మె నిర్వహిస్తున్న నేపథ్యంలో, శ్రీకాళహస్తి మెడికల్ అసోసియేషన్ సభ్యులు బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. శ్రీకాళహస్తిలోని బేరీవారి మండపం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీలో మెడికల్ షాప్ యజమానులు, ఫార్మసిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీకాళహస్తిలో 120 షాపులు మద్దతుగా దుకాణాలు మూసి వేయడం జరిగిందని ఆర్గనైజింగ్ సెక్రటరీ మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి రామ్ గుప్తా, శ్రీకాళహస్తి మెడికల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొండేటి గోపాల్ తెలిపారు. దేశవ్యాప్తంగా 12,40,000 దుకాణాలు మూతపడగా పరోక్షంగా ఐదు కోట్ల మంది ఉపాధి పొందుతున్నారని పేర్కొన్నారు. ఆన్లైన్ ద్వారా కేవలం పదుల సంఖ్యలో ఉపయోగపడే వారి కోసం సరికాదని ఆన్లైన్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆన్లైన్ విధానంలో మత్తు పదార్థాలు, కొన్ని రకాల మందులు సులభంగా ప్రజలకు అందుబాటులోకి వస్తుండటంతో యువత మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే ఆన్లైన్ మెడిసిన్ విక్రయాల వల్ల సంప్రదాయ మెడికల్ షాపుల నిర్వహకులకు జీవనాధారం కరువవుతోందని పేర్కొన్నారు. ఆన్లైన్ మెడిసిన్ విక్రయాల విధానాన్ని రద్దు చేసి, మెడికల్ షాపులు కొనసాగించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నంద, చక్రపాణి,సురేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

బి.వి.ఎం శివశంకర్ జన్మదిన వేడుకలు

పలమనేరు మే20 (మనసులో మాట): స్థానిక నెహ్రూ విగ్రహం వద్ద బుధవారం పలమనేరు నియోజకవర్గ అధికార ప్రతినిధి, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బివిఎం శివశంకర్ జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. జాతీయ రహదారిపై బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. అనంతరం పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అన్ని పార్టీ నాయకులు దేశ ప్రధాని నరేంద్ర మోడీకీ బూడిగం చేయవలసినదే అన్నారు. రాబోయే రోజుల్లో మన పిసిసి అధ్యక్షురాలు షర్మిలమ్మ హవానే కొనసాగుతుందన్నారు. తమిళనాడులో కూడా టి.వి.కే పార్టీ కార్యక్రమంలో మన రాహుల్ గాంధీ పాల్గొనడం జరిగిందన్నారు. అదే విధంగానే మన రాష్ట్రంలో కూడా జరుగుతుందన్నారు. అనంతరం జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు టౌన్ ప్రెసిడెంట్ సిరాజ్, ఎల్. సుబ్రహ్మణ్యం, దొరస్వామి, శంకర్ కుమార్, సునీత, బాలయ్య, లతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

హైకోర్టు లాయర్ గంగయ్య నాయుడుకు ఆహ్వాన పత్రిక డాక్టర్ మురుగన్



పలమనేరు మే 10(మనసులో మాట) : గంటవూరు బిసి కాలనీలో వెలసియుండు శ్రీ తిరుపతి గంగమ్మ తల్లి జాతరకు హైకోర్టు లాయర్ పోలూరు గంగయ్య నాయుడు కు ఈనెల 25 వ తేదీ రాత్రి గంగమ్మ శిరస్సు మె రవణి,26 వ తేదీ గంగమ్మ తల్లి విశ్వరూప దర్శనం, 27 వ తేదీ గంగమ్మ తల్లి జల్లి కార్యక్రమం ఉంటుందన్నారు. స్థానికగంటవూరు గంగమ్మ గుడి చైర్మన్, స్వర్ణ నంది అవార్డు గ్రహీత డాక్టర్ మురుగన్, పలమనేరు తిరుపతి గంగమ్మ గుడి చైర్మన్ శ్రీధర్ తో పాటు వెళ్లి కలసి ఆహ్వాన పత్రిక తో పాటు ఆయనకు ఘనంగా శాలువా కప్పి సన్మానించారు. తమ జాతరకు రావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బాస్ ఉపాధ్యక్షులు జిల్లేడు అరుణ్ కుమార్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

గంటావూరు జాతరకు ఎమ్మెల్యేకు ఆహ్వానం పలికిన డాక్టర్ మురుగన్

పలమనేరు మే 20 (మనసులో మాట) : పలమనేరు మున్సిపల్ పరిధిలోని గంటావూరులో ఈ నెల 25 నుంచి 27 వరకు జరగనున్న గంగమ్మ జాతరకు విచ్చేయాలని పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డిని గంగమ్మ గుడి దేవస్థాన కమిటీ సభ్యులు చైర్మన్ మురుగన్ బుధవారం ఆహ్వానించారు. ఈ సందర్భంగా గంటవూరు తిరుపతి గంగమ్మ దేవస్థాన కమిటీ ఎమ్మెల్యేను స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కలసి సన్మానించి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈనెల 25న అమ్మవారి శిరస్సు మెరవణి, 26 న అమ్మవారి విశ్వరూప దర్శనం, 27న జలధి కార్యక్రమాలు ఉంటాయని జాతరకు తప్పక విచ్చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పలమనేరు తిరుపతి గంగమ్మ ఆలయ చైర్మన్ శ్రీధర్ తో పాటు జనసేన నాయకులు అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వైసిపి రూరల్ కన్వీనర్ బాలాజీ నాయుడు ఇంటికి టి.వి. కే.పార్టీ ఎమ్మెల్యే

పలమనేరు మే 20(మనసులో మాట) : పలమనేరు రూరల్ మండలం కన్వీనర్ బాలాజీ నాయుడు ఇంటికి తమిళనాడు రాష్ట్రం కే.వి. కుప్పం టి. వి. కే పార్టీ ఎమ్మెల్యే తెంద్రాల్ కుమార్ బుధవారం పలమనేరు మండలం ఎం. కోటూరు గ్రామంలో నివాసం ఉంటున్న వైసీపీ మండల రూరల్ కన్వీనర్ బాలాజీ నాయుడు ఇంటికి రావడం జరిగిందన్నారు . అనంతరం టి. వి. కే. పార్టీ ఎమ్మెల్యే తెంద్రాల్ కుమార్ వైసిపి మండల కన్వీనర్ బాలాజీ నాయుడును శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా బాలాజీ నాయుడు మాట్లాడుతూ... మా ఇంటికి టి. వి. కే పార్టీ ఎమ్మెల్యే తెంద్రాల్ కుమార్ రావడం తనకు ఎంతో సంతోషంగా ఉందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

రామనపల్లెలో ఉపాధి పనులకు వెళ్లిన దస్తగిరిమ్మకు పాము కాటు

చెన్నూరు, మనసులో మాట,మే,20, చెన్నూరు మండలం రామనపల్లి గ్రామంలో వ్యవసాయ పొలాల్లో పంటకాలవల పూడిక పనులు నిర్వహిస్తున్న ఉపాధి కూలీ దస్తగిరిమ్మ బుధవారం ఉదయం పాము కరవడంతో దగ్గర్లో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ ఉపాధి కూలీలు ఈ విషయాన్ని ఏపీఓ. పి శైలజ టెక్నికల్ అసిస్టెంట్ రెడ్డయ్య దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే చికిత్స కోసం చెన్నూరు సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడ వైద్యులు చికిత్స నిర్వహించారు. సామాజిక ఆరోగ్య కేంద్రానికి ఏపీవో శైలజ టెక్నికల్ అసిస్టెంట్ రెడ్డయ్య అక్కడికి చేరుకున్నారు. మెరుగైన వైద్యం కోసం కడప కడప రిమ్స్ కు తీసుకువెళ్లారు. రామనపల్లి గ్రామంలో దస్తగిరిమ్మ పాము కాటుకు గురికావడంతో వారి కుటుంబ సభ్యులు ఉపాధి కూలీలు ఆందోళన చెందారు.

వేసవి శిక్షణ క్రీడారంగం జూడో

జూడో కోచ్ ఇనాయత్ భాష.

ధర్మవరం మే 20 (మనసులో మాట).. పట్టణంలోని జీవి ఈ జెడ్పిజిహెచ్ఎస్ గర్ల్స్ హై స్కూల్ కళాజ్యోతి సర్కిల్ లో గల బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించినటువంటి వేసవి శిక్షణ శిబిరం లో జూడో కార్యక్రమం నిర్వహించడం జరుగుతోంది అని జూడో కోచ్ ఇనాయత్ భాషా తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ .స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి వేసవి శిక్షణ శిబిరం ఈనెల మే 01 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరం క్రీడాకారులకు ప్రతిరోజు ఆరోగ్యంగా ఉండాలని పిల్లలకు చిక్కిలు కూడా పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. ఏ క్రీడకి ఆ క్రీడల పట్ల సంబంధించిన మెటీరియల్ అందజేయడం జరిగిందన్నారు. జూడో డ్రెస్ అండ్ ఫిట్నెస్ సంబంధించిన మెటీరియల్ ఇవ్వడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమం శ్రీ సత్యసాయి జిల్లా డిఎస్డివో కిషోర్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు గ్రామీణ ప్రాంతం నుండి క్రీడాకారులను అలానే వారికి సంబంధించిన ఇక్యూర్మెంట్స్ కూడా ప్రభుత్వం అందజేయడం జరిగింది అన్నారు. పిల్లలు జాతీయ అంతర్జాతీయ స్థాయికి రాణించేలా సంకల్పంతో ప్రభుత్వం చేపట్టిన క్రీడ రంగాలకు అలానే క్రీడల్లో జాతీయ అంతర్జాతీయ స్థాయి సంబంధించిన సర్టిఫికెట్స్ స్పోర్ట్స్ కోటాలో ప్రతి ఒక్కరికి మూడు శాతం పర్సెంట్ రిజర్వేషన్ కూడా ఉంటుంది అని తెలిపారు. చదువులు పట్ల అలానే ఉద్యోగం పట్ల కూడా ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేస్తూ అలానే ప్రతి ఒక్కరూ ఏదో ఒక క్రీడారంగంలో ఉండడం వలన ఆరోగ్యంగా ఉండడమే కాకుండా ఆత్మరక్షణ ఆత్మస్ ధైర్యం మానసిక ఉల్లాసం కలిగి కలిగి ఉంటుందని తెలిపారు.

శ్రీకాళహస్తి ఆలయంలో హుండీ ఆదాయం రూ.2.45 కోట్లు

శ్రీకాళహస్తి మే 20 (మనసులో మాట) : తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో బుధవారం హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ఈవో బీకే వెంకటేశులు, తిరుపతి జిల్లా దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఫణీంద్ర ఆధ్వర్యంలో ఈ లెక్కింపు చేపట్టారు. గత 40 రోజుల హుండీ ఆదాయం ద్వారా మొత్తం రూ.2,45,75,799 వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. అలాగే 0.84 గ్రాముల బంగారం, 829 కిలోల 650 గ్రాముల వెండి లభించాయి. హుండీలో విదేశీ కరెన్సీ కూడా గణనీయంగా లభించింది. యూఎస్ఏ నుంచి 35, మలేషియా 16, సింగపూర్ 1, ఇంగ్లాండ్ 2, కెనడా 3, ఆస్ట్రేలియా 3, సౌదీ అరేబియా 6, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ 8, శ్రీలంక 19, ఇతర దేశాల నుంచి 5 విదేశీ కరెన్సీలు వచ్చాయి. మొత్తం 92 విదేశీ కరెన్సీలు లభించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు సభ్యులు గుర్రప్ప శెట్టి, డీఈఓ ఎన్.ఆర్. కృష్ణారెడ్డి, ఈఈ శ్రీనివాసరాజు, ఏఈఓలు హేమామాలిని, లోకేష్ బాబు, పర్యవేక్షకులు నాగభూషణం, శ్రీహరి, విజయసారథి, బ్యాంకు సిబ్బంది మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

పరిశోధన ప్రమాణాలు పరిశోధకుల ప్రగతికి బీజాలు

ముగిసిన రీసర్చ్ - ఓరియంటేషన్ కార్యక్రమం - వైవియు విసి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్

కడప, మనసులో మాట,మే,20, పరిశోధన ప్రమాణాలు పాటించి ఉత్తమ పరిశోధనలు చేస్తూ భవిష్యత్తులో గొప్ప రీసెర్లు గా ఎదగాలని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ ఉద్బోధించారు. విశ్వవిద్యాలయంలోని అన్నమాచార్య సేనేట్ హాల్లో రీసర్చ్ స్కాలర్లకు పది రోజుల ఓరియంటేషన్ తరగతులు రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సంచాలకులు డాక్టర్ ఏ రామచంద్ర రెడ్డి పర్యవేక్షణలో కొనసాగాయి. బుధవారం చివరి రోజు ముగింపు సమావేశానికి వి.సి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రీసర్చ్ స్కాలర్లు భవిష్యత్తులో అకడమిక్ గా పరిశోధకులుగా ఎదిగేందుకు ప్రధానంగా ఈ శిక్షణా తరగతులు ఉపయుక్తమవుతాయన్నారు. నాణ్యమైన పరిశోధనలకు , పరిశోధకులకు అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ డైరెక్టర్ ఆచార్య ఎ.రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం వైస్ ఛాన్సర్ ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ క్లాసులు తీసుకోవడం మాలో మరింత ఉత్సాహాన్ని నింపిందన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఆచార్యులు నరేష్ , అనీల్ (బయో కెమిస్ట్రీ), వెంకటసుబ్బయ్య (ఫిజిక్స్), శ్రీనివాస్ (ఎంబీఏ) , డా. మురుగన్, రామచంద్ర గోపాల్ (ఎన్ ఐటి వరంగల్), రాజేంద్రప్రసాద్ (ద్రవిడ యూనివర్సిటీ), వై వి యు నుంచి ఆచార్య టి శ్రీనివాస్ (ప్రిన్సిపల్), ఆచార్య ఏజీ దాము, ఆచార్య వై సుబ్బరాయుడు, ఆచార్య గంజి పార్వతి డాక్టర్ జయంత్ కశ్యప్, డాక్టర్ శ్రీధర్ రెడ్డి శిక్షణ ఇచ్చారని తెలిపారు. పరిశోధన విలువలు, మెథడాలజీ, ఉత్తమ జర్నలిసిన గుర్తింపు, ఈ సర్చ్ డిజైన్, విభిన్నమైన స్టాటిస్టికల్ టూల్స్ ఉపయోగించి పరిశోధనలు చేసే అంశాలపై విస్తృతమైన జ్ఞానాన్ని ఇచ్చారని తెలిపారు. వారందరికీ ఆర్ అండ్ డి పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రీసర్చ్ స్కాలర్లు స్పందిస్తూ వైస్ ఛాన్సలర్ గా ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ వచ్చిన తర్వాత అత్యున్నత విశ్వవిద్యాలయాల నుంచి విషయ నిపుణులు పరిశోధకులు వైవీయూను సందర్శిస్తూ సెమినార్లు ఇవ్వడం వల్ల ఎంత ప్రయోజనకరంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఫిజిక్స్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వెంకట్రామ్, పరిశోధకులు పాల్గొన్నారు.

ఫుట్ బాల్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

పలమనేరు మే 20(మనసులో మాట) : చిత్తూరు జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలు నిర్వహించారు. ఇందులో అధ్యక్షుడిగా పి. హేమంత్ రెడ్డి, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో జనరల్ సెక్రటరీగా జి.వి. విక్రమ్ రాజ్ ఎంపిక చేశారు.

పలమనేరులోని ఎస్.వి.సి.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం నిర్వహించిన చిత్తూరు జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ (సిడిఎఫ్ఏ) ఎన్నికలు విజయవంతంగా పూర్తయ్యాయి. ఈ ఎన్నికల్లో నూతన ఎగ్జిక్యూటివ్ కమిటీని ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నుకున్నారు.ఉదయం 10:00 గంటలకు ప్రారంభమైన ఎన్నికల ప్రక్రియ, ఆల్ ఇండియా ఫుట్బాల్ ఫెడరేషన్ (ఏఐఎఫ్ఎఫ్) నేషనల్ స్పోర్ట్స్ గవర్నెన్స్ యాక్ట్ (ఎన్ ఎస్ జిఏ) మార్గదర్శకాలకు అనుగుణంగా పారదర్శకంగా నిర్వహించబడింది. క్రీడాకారుల భాగస్వామ్యం, లింగ సమానత్వానికి ప్రాధాన్యం ఇస్తూ జాతీయ నిబంధనల మేరకు నలుగురు ప్రముఖ క్రీడాకారులకు, అందులో ఇద్దరు మహిళా క్రీడాకారిణులకు నేరుగా ప్రాతినిధ్యం కల్పించారు.

అదేవిధంగాఈ నూతన కమిటీలో మొత్తం నలుగురు మహిళలకు బోర్డు సభ్యులుగా అవకాశం కల్పించడం జరిగిందన్నారు. జిల్లా క్రీడా పరిపాలనలో సరికొత్త చరిత్ర సృష్టించబడింది.

ఈ ఎన్నికల్లో నూతన కార్యవర్గ సభ్యులందరి మద్దతుతో జి.వి. విక్రమ్ రాజ్ ఏకగ్రీవంగా జనరల్ సెక్రటరీగా ఎన్నికయ్యారు. అధ్యక్షుడిగా పి.హేమంత్ రెడ్డి, ట్రెజరర్గా సుబ్రహ్మణ్యం నాయుడు ఆర్. ఎన్నికయ్యారు.

ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించేందుకు అధికారిక పరిశీలకులు హాజరయ్యారు. ఎలక్షన్ ఆఫీసర్ ఎన్. రంజిత్ షా, ఆంధ్రప్రదేశ్ ఫుట్బాల్ అసోసియేషన్ (ఏపీ ఎఫ్ఏ) అబ్జర్వర్ జి.ఎస్.ఎస్. పవన్ కుమార్, జిల్లా ఒలింపిక్ అబ్జర్వర్లు ఎన్నికలను పర్యవేక్షించి ఫలితాలను ధృవీకరించారు.

అధికారికంగా ప్రకటించిన నూతన కార్యవర్గ సభ్యులు అధ్యక్షుడు (ప్రెసిడెంట్ పి. హేమంత్ రెడ్డి జనరల్ సెక్రటరీ (జనరల్ సెక్రటరీ): జి.వి. విక్రమ్ రాజ్ (ఏకగ్రీవ ఎన్నిక)

ట్రెజరర్ (ట్రెజరర్స్): సుబ్రహ్మణ్యం నాయుడు ఆర్.

వైస్ ప్రెసిడెంట్లు (వైస్ ప్రెసిడెంట్):కిషోర్ ఎస్,బి. రాజకుమారి ఎన్. ప్రమీల

కార్యవర్గ సభ్యులు (ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్స్): సి.ఎస్. నవీన్ కుమార్, హెచ్. ధనా తాజ్ కె.ఎన్. కిరణ్ కుమార్ షేక్ షాజియా చంద్రశేఖర్ రెడ్డి ఇ సి.సుజాతమ్మ

ఈ కార్యక్రమానికి సీనియర్ ప్లేయర్లు కూడా హాజరై నూతన కార్యవర్గాన్ని అభినందించారు. ముఖ్యంగా షేక్ జలాల్ షేక్ నిజాముద్దీన్, దిలీప్ కుమార్, సూర్య ప్రకాష్ పాల్గొన్నారు.

చిత్తూరు జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ బోర్డులో అపూర్వంగా నలుగురు మహిళా నిర్వాహకులకు స్థానం కల్పించడం ద్వారా జిల్లా క్రీడా రంగంలో సరికొత్త చరిత్రకు నాంది పలికారు. ఇది జాతీయ క్రీడా నిబంధనల ప్రమాణాలకు అద్దం పడుతోందన్నారు.ఎన్నికల ప్రక్రియ నిబంధనల ప్రకారం అత్యంత విజయవంతంగా ముగిసింది.

శ్రీకాళహస్తి ఆలయంలో మొబైల్ ఓఆర్ఎస్ వాటర్ సేవ ప్రారంభం

శ్రీకాళహస్తి మే 20 (మనసులో మాట) : శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో వేసవి ఎండల తీవ్రత, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు మరియు వాతావరణ శాఖ హెచ్చరికల దృష్ట్యా భక్తులకు ఉపశమనం కల్పించేందుకు దేవస్థానం ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా భక్తులకు తక్షణ ఉపశమనం అందించేందుకు మొబైల్ ఓఆర్ఎస్ వాటర్ సేవను నూతనంగా ప్రారంభించారు. బుధవారం ఆలయ కార్యనిర్వహణాధికారి బీకే వెంకటేశులు ఈ మొబైల్ ూూ వాటర్ సేవను ప్రారంభించారు. ఆలయానికి రోజూ వేలాదిగా తరలివస్తున్న భక్తులు ఎండ తీవ్రత కారణంగా అలసట, నీరసం, డీహైడ్రేషన్ సమస్యలకు గురికాకుండా ఉండేందుకు ఈ సేవను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు అధికారులు తెలిపారు. ఆలయ సిబ్బంది ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మొబైల్ బృందాల ద్వారా క్యూ లైన్లలో వేచి ఉన్న భక్తుల వద్దకు వెళ్లి ఓఆర్ఎస్ వాటర్ పంపిణీ చేస్తున్నారు. అలాగే స్వామివారి దర్శనం ముగించుకుని ఆలయం బయటకు వచ్చే భక్తులకు కూడా ూూ వాటర్ అందజేస్తున్నారు. దీని వల్ల భక్తులకు ఎండ వేడిమి నుంచి కొంత ఉపశమనం లభిస్తోందని తెలిపారు.

వేసవి కాలంలో భక్తుల సౌకర్యార్థం ఇప్పటికే తాగునీటి కేంద్రాలు, చలివేంద్రాలు, ఫ్యాన్లు, షేడ్లు వంటి సౌకర్యాలను ఏర్పాటు చేసిన దేవస్థానం, ఇప్పుడు మొబైల్ ఓఆర్ఎస్ సేవను కూడా ప్రారంభించడం పట్ల భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, మహిళలకు ఈ సేవ ఎంతో ఉపయోగకరంగా ఉందని భక్తులు పేర్కొన్నారు.

భక్తుల ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నామని ఆలయ అధికారులు తెలిపారు. రానున్న రోజుల్లో ఎండల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉండటంతో భక్తులు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

ధర్మవరం అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కోర్టుకి అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా యువ న్యాయవాది కేసి చంద్రమౌళి ఎంపిక.

ధర్మవరం మే 20 (మనసులో మాట) ధర్మవరం అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కోర్టుకి అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా యువ న్యాయవాది కేసి చంద్రమౌళి ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ న్యాయవాద వృత్తిని బ్రతుకుతెరువు కోసం కాకుండా నమ్మిన సిద్ధాంతం కోసం న్యాయాన్ని గెలిపించేలా చిట్టచివరి బాధితుడికి న్యాయం జరిగేలా ప్రభుత్వం తరపున నిలబడి తక్షణ న్యాయ సేవలను అందిస్తానని తెలిపారు. తాను 16 సంవత్సరాలుగా న్యాయవృత్తిలో ఉన్నానని, ఎంతో మంది కచ్చిదారులకు న్యాయం చేకూర్చాలని తెలిపారు. 16 సంవత్సరాలుగా నా సేవలు కొనసాగిస్తూ 2010 సంవత్సరంలో న్యాయవృత్తిలో చేరడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా కోర్టులోని న్యాయవాదులందరూ కూడా కేసీ చంద్రమౌళికి అభినందన శుభాకాంక్షలు తెలిపారు.

పట్టణములో కార్పొరేట్ ఆర్టికల్ చైన్ లెన్స్ కార్ట్ ఏర్పాటు చేస్తే తీవ్రంగా పరగనిస్తాం

ధర్మవరం మే 20 (మనసులో మాట) పట్టణంలో కార్పొరేట్ ఆప్టికల్ చైన్ లెన్స్ కార్ట్ ఏర్పాటు చేయాలన్న ప్రయత్నం పై స్థానిక వ్యాపార వర్గాల్లో తీవ్ర నిరసన వ్యక్తం అయింది. ఈ నిరసనలో పట్టణంలోని వివిధ వ్యాపార సంఘాలు ఐక్యంగా పాల్గొని తమ సంఘీభావాన్ని ప్రకటించాయి. అదేవిధంగా వీరి నిరసన కార్యక్రమానికి రాష్ట్ర బీసీ మహిళ అధ్యక్షురాలు, సంకారపు జయ శ్రీ,వస్త్ర వ్యాపారుల సంఘం అధ్యక్షులు గిర్రాజు రవికుమార్,కోటి వెంకటేష్,కిరాణా వ్యాపారస్తులు, మొబైల్ అండ్ ఎలక్ట్రానిక్స్ వ్యాపార సంఘాల ప్రతినిధులు,ఎస్సీ జన సంఘం జాతీయ అధ్యక్షుడు కుళ్లాయప్ప, బీఎస్పీ జిల్లా అధ్యక్షులు సాకే వినయ్,ఆర్ఎస్పి పార్టీ నాయకులు మంజుల నరేంద్ర, వామపక్ష నాయకులు సిపిఐ సిపిఎం పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొని స్థానిక వ్యాపారులకు సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా సంఘీభావం తెలిపిన వారు మాట్లాడుతూ, స్థానిక ఆప్టికల్ వ్యాపారులు ధర్మవరంలో 200 కుటుంబాలు నేరుగా ఈ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నాయని, అలాగే ఉద్యోగులు టెక్నీషియన్లు ఇతర అనుబంధ రంగాల వారితో కలిపితే 2000 మంది వరకు పరోక్షంగా ఉపాధి పొందుతున్నారని తెలిపారు. ఇలాంటి ఈ పరిస్థితుల్లో పెద్ద కార్పొరేట్ సంస్థ ప్రవేశిస్తే చిన్న వ్యాపారాలు నిలబడలేక మూతపడే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మా చిన్న ఆప్టికల్స్ దుకాణాల ఆదాయంతోనే మా పిల్లల చదువులు కుటుంబాల జీవనం కొనసాగుతోందని తెలిపారు. అభివృద్ధి పేరుతో చిన్న వ్యాపారాలను నాశనం చేయడం సమంజసం కాదని,ప్రజా ప్రతినిధులకు ఓట్లు వేసి గెలిపించుకున్న తర్వాత స్థానిక ప్రజలకు తీవ్రమైన అన్యాయం జరుగుతూ ఉంటే కాపాడవలసిన బాధ్యత ప్రజాప్రతినిధులపై అధికారులపై ఉందని వారు స్పష్టం చేశారు. కావున తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకొని ఈ సమస్యను పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో లెన్స్ కార్ట్ ధర్మవరంలోకి రావాలని ప్రయత్నిస్తే ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని వారు హెచ్చరించారు. అనంతరం మా నిరసన కార్యక్రమానికి మద్దతు తెలిపిన అందరికీ కూడా వారు పేరుపేరునా అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆప్టికల్స్ అసోసియేషన్ ప్రతినిధులు సురేష్,శ్రీకాంత్ రెడ్డి,హరికృష్ణ, శివా, ఆసీఫ్, రాజు పాల్గొన్నారు.

అంజన్ రెడ్డి హైకోర్టు న్యాయవాదిపై మంత్రి అనుచరుల దాడిపై తీవ్ర నిరసన

- కర్నూలు రౌడీలపై పోలీసులు కఠిన చర్యలు చేపట్టి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్

ధర్మవరం మే 20 (మనసులో మాట) పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం మంత్రి సత్య కుమార్ యాదవ్ పిఏ హరీష్ బాబు తో పాటు ఆరు మంది హైకోర్టు న్యాయవాది అంజన్ రెడ్డి పై దాడి చేసిన ఘటన దారుణమని మంత్రి అనుచరులను, దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని అంజన్ రెడ్డి సోదరుడు సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తుంపర్తి పరమేష్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని కళా జ్యోతి సర్కిల్ లో గల అంబేద్కర్ విగ్రహం వద్ద తీవ్ర నిరసన తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మంత్రి అనుచరుల ఆగడాలు ధర్మవరం పట్టణంలో పిచ్చిమీరుతున్నాయని, అరికట్టాల్సిన ప్రజా ప్రతినిధులే ఏమి చేయలేకపోవడం దారుణమన్నారు. కర్నూల్ రౌడీలను నియంత్రించకపోతే తిరిగి ధర్మవరంలో ఫ్యాక్షనికు ప్రోత్సహించినట్లు అవుతుందని వారు తెలిపారు. అంతేకాకుండా పట్టణానికి స్థానికేతరులు వచ్చి స్థానికులపై దౌర్జన్యం దాడులు చేసే సహించేది లేదని వారు హెచ్చరించారు. అతి త్వరలో తరిమి తరిమి కొడతామని వారి హెచ్చరించారు. అంజన్ రెడ్డి సోషల్ మీడియా ద్వారా విమర్శిస్తే తప్పు ఏంటని ప్రశ్నించారు. దాన్ని అడిగే పద్ధతిలో అడగాలని గాని, దాడులు ఎలా చేస్తారు అని వారు తీవ్రంగా విమర్శించారు. ధర్మవరం ప్రజలు మంత్రిని ఎంతగానో నమ్మి ఓటు వేసి గెలిపిస్తే ఆయన ఇక్కడ కర్నూలు నుంచి పెట్టడం సమంజసం కాదని తెలిపారు. అమాయకులైన బిజెపి మహిళలను హనీ ట్రాప్ లో బదరాయించడం జరిగిందని వారు గుర్తు చేశారు. హనీ ట్రాప్ పై సి బి సి ఐ డి ద్వారా విచారణ జరిపితే అన్ని బయటకు పడతాయని తెలిపారు. ఏది ఏమైనా అంజన్ రెడ్డికి న్యాయం జరిగేంత వరకు మా పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు. మంత్రి అనుచరుల యొక్క ఆగడాలు, దౌర్జన్యాలు నియోజకవర్గ ప్రజలు గమనిస్తున్నారని, ఏదో ఒక రోజు తిరగబడే రోజు వస్తుందని వారు హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో నాయకులు చూడగల గిరిధర్ చిలకం సూర్యనారాయణ రెడ్డి ,సేక్షావలి, వీరన్న, రాము, నారాయణస్వామి, గందిమినేని నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

తాతకు తగ్గ మనవడిగా జూనియర్ ఎన్టీఆర్

-జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు వేడుకలను -ఘనంగా నిర్వహించిన నగర అధ్యక్షులు రామారావు యాదవ్

కడప, మనసులో మాట,మే 20 :- నందమూరి తారక రామారావు(జూనియర్ ఎన్టీఆర్) 43వ జన్మదిన వేడుకలు సందర్భంగా కడప నగరంలో జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు పలు సేవా కార్యక్రమాలతో బుధవారం ఘనంగా వేడుకలను నిర్వహించారు. కడప నగర ఎన్టీఆర్ ఫ్యాన్స్ అధ్యక్షుడు రామారావు యాదవ్ ఆధ్వర్యంలో చిన్న చౌక్, శ్రీనగర్ కాలనీలోని కారుణ్య వృద్ధాశ్రమంలో వృద్ధులతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరిపారు. అనంతరం వృద్ధులకు భోజనాలను ఏర్పాటు చేసి అభిమానులతమ సేవాభావాన్ని చాటుకున్నారు.

ఈ సందర్భంగా రామారావు యాదవ్ మాట్లాడుతూ, దివంగత నటసార్వభౌముడు నందమూరి తారక రామారావు వారసత్వాన్ని నిలబెట్టుకుంటూ జూనియర్ ఎన్టీఆర్ తెలుగు చలనచిత్ర రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని తెలిపారు. నటన, డాన్స్, డైలాగ్ డెలివరీ, యాక్షన్ సన్నివేశాల్లో ఎన్టీఆర్ చూపించే ప్రతిభ దేశవ్యాప్తంగా అభిమానులను ఆకట్టుకుంటోందన్నారు. తాతకు తగ్గ మనవడిగా ఎన్టీఆర్ పేరు ప్రతిష్టలను మరింత పెంపోదించుకున్నారని కొనియాడారు.అభిమానుల గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న జూనియర్ ఎన్టీఆర్ కేవలం సినీ నటుడిగానే కాకుండా సేవా కార్యక్రమాలకు కూడా ప్రాధాన్యత ఇస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. పుట్టినరోజు సందర్భంగా అభిమానులు రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.

కారుణ్య వృద్ధాశ్రమం నిర్వాహకురాలు అనూష మాట్లాడుతూ, జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు ప్రతి సంవత్సరం వృద్ధాశ్రమంలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. వృద్ధులతో కలిసి పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం వారికి ఎంతో ఆనందాన్ని కలిగించిందని తెలిపారు. జూనియర్ ఎన్టీఆర్ మరెన్నో విజయాలు సాధిస్తూ అభిమానుల ప్రేమాభిమానాలతో ఇలాగే ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమానులు నరేష్, హర్ష, వెంకట్, శివ ప్రసాద్, గోవర్ధన్, విక్రమ్, వినయ్ తదితరులు పాల్గొని జన్మదిన వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. అభిమానులు కేక్ కట్ చేసి నినాదాలతో సందడి చేశారు.

కూలి గిట్టుబాటు అయ్యేలా చూడాలి

- డిప్యూటీ ఎంపీడీవో

బాలాయపల్లి (మనసులో మాట):ఉపాధి హామీ పథకం కూలీలకు కూలి వేతనం గిట్టుబాటు అయ్యేలా ప్రత్యేకమైన చేపట్టాలని డిప్యూటీ ఎంపీడీవో రామకృష్ణ పేర్కొన్నారు.బుధవారం మండలంలోని యాచవరం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను ఆఖస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీలకు ఎండల్లో వడదెబ్బ తగలకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పనుల వద్ద తాగునీటిని ఏర్పాటు చేయాలన్నారు. అంతేకాకుండా ఎండ తగలకుండా నీడ కోసం ఏమైనా గుడారాలు నిర్వహించల చర్యలు చేపట్టాలని చెప్పారు. అంతేకాకుండా ఎక్కడ పనులు మంచూరయ్యాయో అక్కడ మాత్రమే పనులు చేయించాలని తెలియజేశారు కొలతలు ప్రకారం పనులు చేయించాలన్నారు ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి ఉపాధి హామీ పథకం సిబ్బంది తదితరులు ఉన్నారు.

పిపి స్థలం ఆక్రమణ వార్త కథనానికి స్పందన

ఆక్రమణలకు చెక్..? ఆక్రమిస్తే చర్యలు తప్పవు

వెంకటగిరి మే 20 (మనసులో మాట).. తిరుపతి జిల్లా వెంకటగిరి మండలంలోని పెట్లూరు పంచాయతీలో గత ఆదివారం ఆక్రమణకు గురైన స్థలం లో హెచ్చరిక బోర్డు మండల రెవెన్యూ అధికారి మరియు మండల మేజిస్ట్రేట్ శిరీష తమ సిబ్బందితో ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా మండలంలో ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వములో ఆక్రమించే వారికి ఇదొక చెంపపెట్టులా ఉంటుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. గతంలో వేసినా ప్రభుత్వ లేఔట్లలో ప్రజాప్రయోజనార్థం పబ్లిక్ పర్పస్సు ఉపయోగించుకోవాలని తప్ప ఏ ఒక్కరో సొంతం కాదని ప్రజలు విధిగా ప్రభుత్వ స్థలాలను ఆక్రమణకు గురి కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత వారిపై కూడా ఉంటుందని పేర్కొన్నారు. ఈ హెచ్చరిక బోర్డు ఏర్పాటులో పెట్లూరు వీఆర్వో వాసు తన సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి..

- నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ నాయకులు

ధర్మవరం మే 20 (మనసులో మాట) ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఎండి ఇచ్చిన మెమరాండంలోని సమస్యలను పరిష్కారం కొరకు రెండు రోజులు డిమాండ్స్ డే భాగంగా మొదటి రోజున ఎన్ఎంయూ ఏ డిపో సెక్రటరీ మధుసూదన్ ఆధ్వర్యంలో ఉదయం మొదటి సర్వీస్ నుండి డిమాండ్స్ బ్యాడ్జిను ధరించి నిరసన, గేట్ మీటింగ్ నిర్వహించారు. అనంతరం జోనల్ నాయకులు శేఖర్, ఏఎస్ రావు రీజినల్ నాయకులు ముత్యాలప్ప మోహన్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ విద్యుత్ బస్సులను ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేయాలి అని ఆర్టీసీ సిబ్బందితోనే నిర్వహించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని తెలిపారు. శ్రీ శక్తి బస్సులలో జీరో టికెట్టు ఇచ్చే విధానాన్ని నిలుపుదల చేసి మిగతా ప్రయాణికులకు టికెట్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకొని సిబ్బందిపై పని భారం తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. పిఆర్సి కమిటీలు నియమించి ఐఆర్ ను వెంటనే ప్రకటించాలని పెండింగ్లో ఉన్న నాలుగు డీఏలు అరియర్స్ లీవ్ ఎన్కాష్మెంట్ వెంటనే ప్రకటించాలని తెలిపారు. ప్రయాణికులకు సరిపడా కొత్త బస్సులను వెంటనే కొనుగోలు చేసి అన్ని కేటగిరీల్లో ఖాళీలను భర్తీ చేయాలని తెలిపారు. ఏపీపీ టీడీ ఉద్యోగులను ఈ హెచ్ ఎస్ నుండి మినహాయించి గతంలో ఆర్టీసీ నందు ఉన్న వైద్య సదుపాయమును అమలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగప్ప గ్యారేజ్ అధ్యక్ష కార్యదర్శులు ప్రసాద్ ,హరికృష్ణ డిపో అధ్యక్షుడు గోపాలప్ప, ట్రెజరర్ వైవిఆర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఖాన్, ఏడీసీ శ్రీనివాసులు, ఎన్సీజీ రావు తదితరులు అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రజా దర్బార్ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ దృష్టికి పలు సమస్యలు

ధర్మవరం మే 20 (మనసులో మాట).. పట్టణంలోని పలు కాలనీవాసులు తాగునీరు రావడంలేదని రోడ్లు లేవని వీధిలైట్లు వెలగడం లేదని తెలుగుదేశం నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్కి ప్రజా దర్బార్ కార్యక్రమంలో విన్నవించారు.వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యల్ని శ్రీరామ్ తో చెప్పుకున్నారు. ప్రజలతో ఓపిగ్గా మాట్లాడుతూ అర్జీలు స్వీకరించారు. ఇందులో ప్రధానంగా తాగునీరు, వీధి లైట్లు, రోడ్లు, డ్రైనేజీలతో పాటు ఇంటి స్థలం వివాదాలు వంటి వాటిపై అర్జీలు వచ్చాయి. కొన్ని సమస్యలను అక్కడికక్కడే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా చొరవ చూపారు. మరికొన్ని సమస్యలను సంబంధిత శాఖ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యల విషయంలో ఈ ప్రభుత్వం వేగంగా స్పందిస్తుందని ఈ సందర్భంగా శ్రీరామ్ అన్నారు. ప్రజలు ఎక్కడా ఇబ్బందులు పడకూడదని.. ఎప్పటికప్పుడు వారి సమస్యలు తెలుసుకునేందుకే ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. మరోవైపు పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు, నాయకులతో సమావేశం నిర్వహించారు. ఇందులో ప్రధానంగా ఈనెల 27, 28 తేదీల్లో నిర్వహించబోయే మహానాడుకి సంబంధించి చర్చించారు. పొదుపు చర్యల్లో భాగంగా ఈసారి హైబ్రీడ్ విధానంలో మహానాడు నిర్వహిస్తున్నట్లు శ్రీరామ్ తెలిపారు. భారీ జన సమీకరణకు బదులుగా సాంకేతికతను వినియోగిస్తూ రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులను అనుసంధానించే విధంగా ఈసారి మహానాడును ఉంటుందన్నారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో పరిమిత సంఖ్యలో నేతలు ప్రత్యక్షంగా పాల్గొంటారని.. జిల్లాలు, నియోజకవర్గాలు, క్లస్టర్ల స్థాయిలో నాయకులు, కార్యకర్తలు వర్చువల్ విధానంలో హాజరుకావాల్సి ఉంటుందన్నారు. నియోజకవర్గంలోని అన్ని క్లస్టర్ల పరిధిలో నాయకులు ఈ కార్యక్రమంలో వర్చువల్ విధానంలో పాల్గొనాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి మహానాడును వీక్షించేలా పార్టీ ఏర్పాట్లు చేస్తోందని దీనికి అంతా సిద్ధం కావాలని శ్రీరామ్ పిలుపునిచ్చారు.

స్థాయిని మించి మాట్లాడ్డం తగదు

వెంకటాచలం/ముత్తుకూరు (మనసులో మాట) మే 20: వైసిపి ఉమ్మడి నెల్లూరు జిల్లా అధ్యక్షులు గాని, సర్వేపల్లి నియోజకవర్గం వైసీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పాముల సీనయ్య కానీ అవినీతిపై మాట్లాడేటప్పుడు స్థాయిని మించి మాట్లాడడం విచారకరమని మండల టిడిపి ఎస్సీ సెల్ విభాగం మండల ప్రధాన కార్యదర్శికల్తూరు రవి, టిఎన్టియుసి మండల ప్రధాన కార్యదర్శి నక్క మోహన్ రావు, ఎస్సీ సెల్ నాయకులు చిన్న, ఉదయిలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇరిగేషన్ శాఖలో అవినీతి జరిగిందని తమ నాయకుడు కాకాని గోవర్ధన్ రెడ్డి కాణిపాకం, శ్రీశైలంలలో ప్రమాణం చేస్తారని, అవినీతి జరగలేదని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చేత టిడిపి నాయకులు చేయిస్తారా అంటూ సవాల్ విసిరిన వైసిపి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు పాముల సీనయ్య మాట్లాడినందుకు దీటుగా టిడిపి శ్రేణులు స్పందించారు. కాకాని గోవర్ధన్ రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని విమర్శించవచ్చు, కానీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కాకానిని విమర్శించకూడదా, అలాగే టిడిపి మండల అధ్యక్షులు మల్లికార్జున యాదవ్ కాకాని గోవర్ధన్ రెడ్డిని విమర్శిస్తే అందుకు దీటుగా సమాన హోదా కలిగిన నాయకుడే స్పందించాల్సి ఉండగా, ఎస్సీ సెల్ నాయకులు స్పందించడం విచారకరమన్నారు. ఈపూరు కెనాల్ ను 20 గంటలసేపు జెసిబి తో పని చేయించి సుమారు 20 లక్షల రూపాయలు బిల్లు చేసుకున్న ఘనత గతంలో వైసీపీ దేనిని అన్నారు. అలాగే పంటపాలెం చెరువు కలుసు గత ప్రభుత్వ హయాంలో పూర్తిగా మూసి వేయడం జరిగిందన్నారు అందువల్ల రైతులు ఇబ్బంది పడటం జరిగిందన్నారు. గాజుల వాగు వద్ద దమ్మాయిపాలెం పంచాయతీకి చెందిన వారికి ఇచ్చిన జగనన్న లేఔట్ లో ఎంత అవినీతి జరిగిందో తమకంతా తెలిసిందే అన్నారు. ధాన్యానికి మద్దతు ధర లేదంటూ వైసీపీ నాయకులు గతంలో ఆందోళన చేశారని అదే వైసీపీ నాయకులు గాదెల వాగు వద్ద ఉన్న సుమారు 1000పుట్లు రైతులు వద్ద కొనుగోలు చేసి నిల్వ ఉంచిన సంగతి తెలిసిందే అన్నారు. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి రాజకీయాల్లోకి రాకముందే సారా ఉద్యమం, జిల్లా కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ గా కూడా పనిచేసే ఉన్నాడని అనంతరం టిడిపిలో చేరి నాటి నుండి నేటి వరకు ఒకే పార్టీని ఒకే జెండాని అంటిపెట్టుకొని ఉన్నారని తెలిపారు. తమ నాయకుడు పార్టీలు మారలేదన్న విషయాన్ని వైసిపి శ్రేణులు తెలుసుకోవాలని తెలిపారు. మల్లికార్జున యాదవ్ పార్టీలో కార్యకర్తగా పనిచేసే నేడు మండల స్థాయి పదవికి అర్హుడైనందునే తమ నాయకులు పదవులు ఇచ్చారని వైసీపీ శ్రేణులు లాగా పదవులు ఎవరన్నారు. సోమిరెడ్డి అవినీతిపరుడైతే అతనిపై అనేక కేసులు ఉండేవని అయితే కాకాని గోవర్ధన్ రెడ్డి పైన ఎన్ని కేసులు ఉన్నాయో ఆ పార్టీ శ్రేణులు తెలుసుకోవాలని , ఎలాంటి అవినీతి పనులు చేస్తే ఆ కేసులు వచ్చాయో అన్న విషయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు. కాకాని గోవర్ధన్ రెడ్డి గత ఐదేళ్లలో టిడిపి కార్యకర్తలపై నాయకులపై ఎన్ని అక్రమ కేసులు పెట్టారు అన్న విషయాన్ని కూడా తెలుసుకోవాలన్నారు. తో పార్టీ అధికారంలోకి వచ్చాక టిడిపి వారిపై ఎలాంటి దౌర్జన్యాలు చేయవద్దని, ప్రతి కార్యకర్త జనాల్లో పనిచేసే మంచి పేరు తెచ్చుకోవాలని తమ నాయకుడు సోమిరెడ్డి తమకు ఆదేశాలు ఇవ్వడం జరిగినందున తాము అలాగే నడుచుకుంటున్నామన్నారు. పాములు సీనయ్య ఒకే జెండాను ఒకే పార్టీని నమ్ముకుని పనిచేసే మల్లికార్జున యాదవ్ ను, పార్టీలు మారుస్తున్న సీనయ్య విమర్శించడం ఎంతవరకు సమంజసం ఆయనే తెలుసుకోవాలి అన్నారు. ఏదైనా రాజకీయంగా విమర్శలు ఉండాలి కానీ వ్యక్తిగత విమర్శలు చేయడం చేసేకు తగదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్ కల్పనా రెడ్డి, టిడిపి నాయకులు కావలి విజయకుమార్, శోభన్ ,యాదగిరి, దావీదు తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ ఎన్ టి ఆర్ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం

గూడూరు (మనసులో మాట) మే 20: ఉమ్మడి నెల్లూరు జిల్లా గూడూరు పట్టణంలో జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ అభిమానులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం గూడూరు పట్టణంలోని సాయిరాం చారిటబుల్ ట్రస్ట్ నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జూనియర్ ఎన్టీఆర్ అభిమాన సంఘం అధ్యక్షుడు శంకర్ రెడ్డి మాట్లాడుతూ, జూనియర్ ఎన్టీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, త్వరలో రాజకీయాల్లోకి రావాలని, ఆయన అభిమానులుగా ఆశిస్తున్నామన్నారు. సాయిరాం చారిటబుల్ ట్రస్ట్ లోని వృద్ధులు మహిళలు ట్రస్టు నిర్వాహకులు జూనియర్ ఎన్టీఆర్ కి ఆశీస్సులు తెలియజేశారు.

గూడూరు లో మెడికల్ షాప్ లు బంద్

గూడూరు (మనసులో మాట) మే 20: ఆల్ ఇండియా మెడికల్ షాప్స్ బందు పిలుపులో భాగంగా గూడూరు మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం మెడికల్ షాపుల యజమానులు స్వచ్ఛందంగా తమ షాపులను మూసివేసి పట్టణంలో ర్యాలీ నిర్వహించి, సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆన్లైన్లో మందుల అమ్మకాలు, కార్పొరేట్ సంస్థల అధిక డిస్కౌంట్లను నిలిపివేయాలని, నకిలీ మందుల అమ్మకాలను నివారించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం సీనియర్ అసిస్టెంట్ వందనకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ సుభాన్, కృష్ణ ప్రసాద్, అప్పారావు, దయాకర్ యాదవ్, వెంకటేశ్వర్లు,మురళి,కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారం భరోసా ఇచ్చినందుకు కృతజ్ఞతలు

వెంకటాచలం/ముత్తుకూరు (మనసులో మాట) మే 20: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో జీవన మృతి కింద రాష్ట్రంలోని ప్రతి మత్స్యకారుడికి 20 వేల రూపాయలను అందజేసినందుకు ఆయనకు మత్స్యకారుల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని టిడిపి మత్స్యకార విభాగం కార్యకర్త పొన్నపూడి దుర్గ తెలిపారు. మత్స్యకారుల కష్టాలు తెలిసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చమ్మ నాయుడు , సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కూడా మత్స్యకారులకు ఎల్లవేళల అండగా ఉంటున్నారని వారికి కూడా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఆయన తెలిపారు.

ఆర్టీసీ ఎంప్లాయిస్ నిరసన

గూడూరు (మనసులో మాట) మే 20:
నేషనల్ మజ్దూర్ యూనిట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గూడూరు లోనే ఆర్టీసీ డిపో ఎదుట ఆర్టీసీ సమస్యలపై నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డిపో కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ... ప్రభుత్వం విద్యుత్ బస్సులను ఆర్టీసీ ద్వారా కొనుగోలు చేయాలని, వాటిని ఆర్టిసి సిబ్బందితోనే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని, స్త్రీ శక్తి బస్సులో జీరో టికెట్టు ఇచ్చే విధానాన్ని నిలుపుదల చేసి మిగతా ప్రయాణికులకు టికెట్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకొని సిబ్బందిపై పనిభారం తగ్గించాలని, ప్రయాణికులకు సరిపడా కొత్త బస్సులు వెంటనే కొనుగోలు చేయాలని, ఏపీపీ టీడీ ఉద్యోగులను ఈ హెచ్ ఎస్ నుండి మినహాయించి గతంలో ఆర్టీసీ నందు ఉన్న వైద్య సదుపాయం అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ వైస్ ప్రెసిడెంట్ జె రత్నాకర్, రీజినల్ వైస్ ప్రెసిడెంట్ వెంకయ్య, డిపో చైర్మన్ భాష,సెక్రటరీ ప్రవీణ్,పోలిరెడ్డి, రవి, గాంధీ,గురవయ్య,దిలీప్,పార్వతి మంజుల తదితరులు పాల్గొన్నారు.

మైదుకూరులో పూడికతీత పనుల నిర్వాకం

బిపగిలిన పైప్‌లైన్లు - నీటి కోసం సాయినాథ పురం ప్రజల కష్టాలు!

మైదుకూరు, మనసులో మాట, మే,20, మైదుకూరు పట్టణాభివృద్ధి చర్యల్లో భాగంగా ఇటీవల సాయినాథపురంలో మురికి కాలువల పూడికతీత పనులు చేపట్టారు. ఈ పనుల క్రమంలో నీటి సరఫరా చేసే ప్రధాన పైప్‌లైన్లు రాజమాత హోటల్ ప్రక్క నివాసాల వద్ద పగిలిపోయాయి.

దీంతో గత 24 గంటలుగా ఇళ్లకు నీటి సరఫరా నిలిచిపోవడంతో స్థానికులకు తీవ్ర నీటి కష్టాలు మొదలయ్యాయి. కనీసం కాలకృత్యాలు తీర్చుకోవడానికి, నిత్యావసరాలకు కూడా నీరు లేక ఇబ్బందులు పడుతున్నామని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మైదుకూరు మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి, పగిలిన పైప్‌లైన్లకు మరమ్మతులు చేయించి సమస్యను పరిష్కరించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.